నాడీ వ్యవస్థ

1. బహుకణ జీవుల్లో శరీరానికి వెలుపల, లోపల జరిగే మార్పులకు ప్రతిచర్యలు చూపే వ్యవస్థ?

జ. నాడీ వ్యవస్థ

2. నాడీ మండలంలోని భాగాలు?

జ. 1) మెదడు 2) కశేరు నాడీదండం 3) నాడులు

3. వార్తలను ప్రచోదనాల రూపంలో గ్రహించి, వాటిని విశ్లేషించి, సమగ్ర పరిచే ముఖ్య కేంద్రం?

జ. మెదడు

4. టెలిఫోన్ రిలే కేంద్రంగా పనిచేసే నాడీమండలంలోని భాగం?

జ. వెన్నుపాము

5. టెలిఫోన్ వైర్ల లాగా పనిచేసేవి?

జ. నాడులు

6. నాడీ మండలంలోని కణాలు?

జ. 1) నాడీ కణాలు 2) గ్లియల్ కణాలు

7. నాడీ మండలం క్రియాత్మక పరిమాణాలు?

జ. నాడీకణాలు

8. వార్తలను గ్రహించి, విశ్లేషించి ప్రతిచర్యలను ఉత్పత్తి చేసే కణాలు?

జ. నాడీ కణాలు

9. నాడీ కణాలకు పోషక పదార్థాలను అందజేసే కణాలు?

జ. గ్లియల్ కణాలు

10. నాడీ కణంలోని భాగాలు?

జ. 1) కణదేహం 2)డెండ్రైట్ 3) ఏక్సాన్

11. సైటాన్ లేదా పెరికార్యా అని పిలిచే నాడీ కణభాగం?

జ. కణదేహం

12. నాడీ కణదేహంలోని జీవపదార్థంలో ఉండే కణికలనేమంటారు?

జ. నిస్సల్ కణికలు

13. నిస్సల్ కణికలు వేటితో ఏర్పడ్డాయి?

జ. ఆర్ఎన్ఏ, ప్రోటీనులు

14. కణ దేహం నుంచి ఏర్పడిన పొట్టి శాఖలు కలిగిన భాగం?

జ. Dendrites

15. ఇతర నాడీకణాల నుంచి సమాచారాన్ని గ్రహించి కణ దేహానికి అందజేసేవి?

జ. Dendrites

16. కణ దేహం నుంచి ఏర్పడిన పొడవుగా ఉండే శాఖలు లేని నిర్మాణం?

జ. ఏక్సాన్

17. ఏక్సాన్ చివర ఏర్పడే శాఖలనేమంటారు?

జ. నాడీ అంత్యాలు

18. ఏక్సాన్‌లు నిర్వాహక అంగాలయిన కండరాలు, గ్రంధుల కణాలతో సంబంధం పెట్టుకునే భాగం?

జ. సైనాప్స్(Synapse)

19. నాడీ కణంలో, కణదేహం నంచి వార్తలను తీసుకొని పోయే భాగాన్ని ఏమంటారు?

జ. ఏక్సాన్ (Axon)

20. ఏక్సాన్ చుట్టు ఉన్న తొడుగును ఏమంటారు?

జ. మయిలిన్ తొడుగు (Myeline Sheath)

21. మయిలిన్ తొడుగులో వుండే ఖాళీ ప్రాంతాలను ఏమంటారు?

జ. రన్‌వీర్ కణుపులు

22. మైలిన్ తొడుగులున్న నాడీకణాలను ఏమంటారు?

జ. మైలీన్ సహిత నాడీకణాలు

23. మైలీన్ తొడుగులేని నాడీ కణాలనేమంటారు?

జ. మైలీన్ రహిత నాడీ కణాలు

24. ఏక్సాన్ నుంచి విద్యుత్ ప్రచోదనాలు బయటకు పోకుండా కాపాడేది?

జ. మైలీన్ తొడుగు

25. నాడీకణం ఉద్దీపనలకు గురైనపుడు ఉద్భవించే కరెంటును ఏమంటారు?

జ. క్రియాత్మక కరెంటు లేదా నాడీ ప్రచోదనం

26. నాడీ కణదేహానికి, ఏక్సాన్‌కి మధ్య జంక్షన్ వద్ద ఉత్పత్తి అయ్యే క్రియాత్మక కరెంటు?

జ. 0.055 ఓల్టులు లేదా 55 మిల్లీ ఓల్టులు

27. మెదడు లేదా వెన్నుపాము నుంచి నిర్వాహక అంగాలకు ప్రచోదనాలను తీసుకెళ్లే నాడులు ?

జ. చాలక నాడులు లేదా అపవాహి నాడులు

28. జ్ఞానాంగాలు లేదా గ్రాహకాల నుంచి బయలు దేరే నాడులను ఏమంటారు?

జ. జ్ఞాన నాడులు లేదా అభివాహి నాడులు

29. విభజన చెందే శక్తి లేని కణాలు?

జ. నాడీ కణాలు

30. పోలియో వంటి వ్యాధుల్లో నశించే నాడులు?

జ. చాలక నాడులు

31. అకశేరుక నాడీ వ్యవస్థలో భాగాలు?

జ. 1) కేంద్రీయ నాడీ వ్యవస్థ 2) పరిధీయ నాడీవ్యవస్థ 3) స్వయం ఛోదిత నాడీ వ్యవస్థ

32. కేంద్రీయ నాడీవ్యవస్థలో భాగాలు?

జ. మెదడు, వెన్నుపాము

33. మెదడు, వెన్నుపాము నుంచి ఉద్భవించే నాడులు ఏ వ్యవస్థలో భాగాలు?

జ. పరధీయ నాడీ వ్యవస్థ

34. స్వయం ఛోదిత నాడీవ్యవస్థలోని ఉప విభాగాలు?

జ. 1) సహను భూత నాడీ వ్యవస్థ 2) సహను భూత పర నాడీవ్యవస్థ

35. మెదడు బయటి పొరల్లో నాడీ కణాల కణ దేహాలు ఉండడం వల్ల అవి బూడిద రంగులో ఉంటాయి. దీనినేమంటారు?

జ. బూడిద రంగు పదార్థం

36. మెదడు లోపలి పొరల్లో ఏక్సాన్‌లు ఉండడం అవి తెల్లగా ఉంటాయి. దీనినేమంటారు?

జ. తెలుపు రంగు పదార్థం

37. వెన్నుపాము ఉపరితలంలో ఉండే పదార్థం?

జ. తెలుపు పదార్థం

38. వెన్నుపాము లోపలి పొరల్లో ఉండే పదార్థం?

జ. బూడిద పదార్థం.

39. మెదడు, వెన్నుపామును కప్పుతూ ఉండే మూడు త్వచాలు?

జ. 1) బయటి త్వచం – వరాశిక

2) మధ్య త్వచం – లౌతికళ

3) లోపలి త్వచం – మృద్వి

40. బయటి, మధ్య త్వచాల మధ్య ఉన్న ద్రవాన్ని ఏమంటారు?

జ. మస్తిష్క మేరు ద్రవం

41. మెదడు, వెన్నుపాములోని కణాలకు పోషక పదార్థాలను అందజేసేది?

జ. మస్తిష్క మేరు ద్రవం

42. మానవుడిలో అస్థికలతో తయారై మెదడును రక్షించే పెట్టె?

జ. కపాలం

43. మెదడులో అతిపెద్ద భాగం?

జ. మస్తిష్కం లేదా ముందు మెదడు

44. మస్తిష్కం ఒక్కో అర్ధ భాగాన్ని ఏమంటారు?

జ. మస్తిష్క గోళార్ధం

45. కుడి, ఎడమ మస్తిష్క గోళార్ధాలను కలుపుతూ ఉండేది?

జ. ఏక్సాన్‌ల కట్ట

46. బూడిద రంగులో ఉండే మస్తిష్క గోళార్ధాల వెలుపలి భాగాన్ని ఏమంటారు?

జ. మస్తిష్క వల్కలం

47. మెదడు ఉపరితలంపై ఉండే గట్లను ఏమంటారు?

జ. గైరీ (Gyri)

48. గైరీల మధ్య ఉండే గాడులను ఏమంటారు?

జ. సల్సి (Sulci)

49. వేటి వల్ల మస్కిష్క వల్కల వైశాల్యం పెరుగుతుంది?

జ. గైరీల వల్ల

50. శరీరం ఎడమ భాగంలోని చర్యలను నియంత్రించేది?

జ. కుడి మస్తిష్క గోళార్ధం

51. శరీరంలో కుడి భాగంలోని అవయవాల చర్యలు దేని ఆధీనంలో ఉంటాయి?

జ. ఎడమ మస్తిష్క గోళార్ధం

52. జ్ఞాన కేంద్రాలు మెదడులో ఏ భాగంలో ఉన్నాయి?

జ. మస్తిష్కం

53. మస్తిష్కం దిగువన ఉండే మెదడు భాగాన్ని ఏమంటారు?

జ. ద్వార గోర్ధం

54. కోపం, బాధ, ఆనందం వంటి భావావేశాలను నియంత్రించేది?

జ. ద్వారగోర్ధం

55. ముందు, మధ్య మెదడును కలిపేది?

జ. ద్వార గోర్ధం

56. ఉష్ణం, ఆకలి, దాహం వంటి భావావేశాలను నియంత్రించేది?

జ. హైపోథాలమస్ (Hypothalamus)

57. ద్వార గోర్ధం ఉదర భాగాన్ని ఏమంటారు?

జ. Hypothalamus

58. శరీర కండరాలను, కదలికలను నియంత్రించే మెదడు భాగం?

జ. మధ్య మెదడు

59. వెనుక మెదడులోని భాగాలు?

జ. అను మస్తిష్కం, మెదడు కాండం

60. మస్తిష్కానికి వెనుకగా ఉన్న భాగం?

జ. అను మస్తిష్కం

61. నియంత్రిత చలనాలు దేని ఆధీనంలో ఉంటాయి?

జ. అను మస్తిష్కం

62. శరీర సమతాస్థితిని, భూమి మీద శరీరం ఉండే స్థితులను నిర్వహించేది?

జ. అను మస్తిష్కం

63. మెదడు కాండంలోని భాగాలు?

జ. పాన్స్‌వెరోలి, మజ్జా ముఖం

64. మజ్జాముఖం దేనిలోకి తెరచుకుంటుంది?

జ. వెన్నుపాము

65. శ్వాసక్రియ, హృదయ స్పందన, రక్త పీడనం, శరీర ఉష్ణోగ్రత, లాలాజలం స్రవించడం, వంటి వాటిని నియంత్రించే కేంద్రాలు దేనిలో ఉన్నాయి?

జ. మజ్జాముఖంలో

66. వెన్నుపాము అడ్డుకోతను పరిశీలిస్తే 'H' ఆకారంలో ఉండే పదార్థం?

జ. బూడిద రంగు పదార్థం

67. వెన్నుపాము అడ్డుకోతలో 'H' లో ఉండే ఖండాలని ఏమంటారు?

జ. శృంగాలు

68. వెన్నుపాము అడ్డుకోతలో పైన ఉండే వాటిని ఏమంటారు?

జ. పృష్ఠ శృంగాలు

69. వెన్నుపాము అడ్డుకోతలో కింద ఉన్న వాటిని ఏమంటారు?

జ. ఉదర శృంగాలు

70. వెన్నుపాము అడ్డుకోతలో, బూడిద రంగు పదార్థంలో ఉండే కుల్య?

జ. నాడీ కుల్య

71. మానవుడిలో వెన్ననాడుల సంఖ్య?

జ. 31 జతలు

72. కపాల నాడుల సంఖ్య?

జ. 12 జతలు

73. పరిధీయ నాడీ వ్యవస్థలోని నాడుల సంఖ్య?

జ. 43 జతలు

74. మెదడు నుంచి ఉద్భవించే నాడులు?

జ. కపాల నాడులు

75. 12 జతల కపాల నాడుల్లో అతి ముఖ్యమైన నాడి?

జ. పదో నాడి అయిన వేగస్ నాడి (Vagus nerve)

76. హృదయ స్పందన, క్లోమగ్రంథి స్రావాలను నియంత్రించే కపాల నాడి?

జ. వేగస్ నాడి

77. వెన్నుపాము పృష్ఠ శృంగాల నుంచి ఉద్భవించే నాడులు?

జ. జ్ఞాన నాడీ తంతువులు

78. వెన్నుపాము ఉదర శృంగాల నుంచి ఉద్భవించే నాడులు?

జ. చాలక నాడీ తంతువులు

79. ఆకస్మికంగా మనకు తెలియకుండా జరిగి ఆపద నుంచి రక్షించే చర్యలను ఏమంటారు?

జ. అసంకల్పిత చర్యలు

80. వేగంగా, వెంటనే, స్వయంగా, అప్రయత్నంగా శరీరం చూపించే చర్యలనేమంటారు?

జ. అసంకల్పిత ప్రతీకార చర్యలు

81. ప్రతీకార చర్యలను చూపించే నిర్మాణ, క్రియాత్మక యూనిట్‌ను ఏమంటారు?

జ. ప్రతిక్రియ చర్యాచాపం

82. ప్రతీకార చర్యాచాపంలోని భాగాలు?

జ. గ్రాహకం, జ్ఞాననాడి, మధ్యస్థ నాడీ కణం, చాలక నాడి, నిర్వాహక అంగం

83. ప్రేరణల సమాచారాన్ని గ్రహించి విద్యుత్ తరంగాలను ఉత్పత్తి చేసేది?

జ. గ్రాహకం

84. ప్రతీకార చర్యాచాపంలో వార్తలను గ్రాహకం నుంచి మధ్యస్థ నాడీ కణాలకు చేరవేసేది?

జ. జ్ఞాననాడీ కణం

85. వెన్నుపాములో సమాచారాన్ని విశ్లేషించి ప్రతిచర్యలను ఉత్పత్తి చేసే కణాలు?

జ. మధ్యస్థ నాడీ కణాలు

86. ప్రతీకార చర్యాచాపంలో మధ్యస్థ నాడీకణం నుంచి నిర్వాహక అంగానికి వార్తలను చేరవేసేవి?

జ. చాలక నాడీ కణాలు

87. వెన్నుపాము నుంచి సమాచారాన్ని గ్రహించి ప్రతి చర్యలను అమలు జరిపేది?

జ. నిర్వాహక అంగం

88. ప్రతిచర్యలు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ. 1) నిబంధన రహిత ప్రతి చర్యలు 2) నిబంధన సహిత ప్రతి చర్యలు

89. నిబంధన సహిత ప్రతి చర్యల మీద పరిశీలనలు జరిపిన రష్యా శాస్త్రవేత్త?

జ. ఐవాన్ పావ్‌లవ్ (Ivon Pavlov)

90. మనం జాతీయ గీతాన్ని వినగానే, శ్రద్ధతో లేచి నిలబడడం ఎటువంటి చర్య?

జ. నిబంధన సహిత ప్రతిచర్య

91. పుట్టుకతో వచ్చే ప్రతిచర్యలు?

జ. నిబంధన రహిత ప్రతిచర్యలు

92. మస్తిష్క వల్కలంలో ఉండే నాడీ కణాల సంఖ్య?

జ. 2.6 బిలియన్లు

93. మానవ శరీరం మొత్తం బరువులో మెదడు బరువు?

జ. 2 శాతం

94. శరీరం తీసుకునే ఆక్సిజన్‌లో మెదడు ఎంత శాతం వినియోగించుకుంటుంది?

జ. 20 శాతం

95. 1990 నుంచి 2000 దశాబ్ధాన్ని ఏ యుగంగా పరిగణిస్తారు?

జ. మెదడు యుగం

96. జంతురాజ్యంలో అతి క్లిష్టమైన నిర్మాణం?

జ. మెదడు

97. మెదడు శక్తి కోసం దేని మీద ఆధారపడుతుంది?

జ. గ్లూకోజ్ మీద

98. ఒక్కో నాడీకణం ఇతర నాడీకణాల నుంచి గ్రహించిన సమాచారాన్ని తీసుకొనిపోయే వేగం?

జ. 0.6 నుంచి 120 మీటర్లు/సెకను